ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 10.01.2026 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు నుంచి మూడు రోజుల పాటు గుజరాత్ లో పర్యటిస్తారు. సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ తో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు.

2. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు జనవరి 28వ తేదీ నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు జరుగుతాయి.

3. హిమాచల్ ప్రదేశ్‌లోని , సిర్మౌర్ జిల్లా హరిపూర్ ధార్ సమీపంలో నిన్న జరిగిన బస్సు ప్రమాదంలో 14 మంది మృతి చెందగా, పలువురు గాయపడ్డారు.

4. కౌలాలంపూర్ లో జరుగుతున్న మలేషియా ఓపెన్ సూపర్ 1000 బ్యాడ్మింటన్ టోర్నమెంట్ లో పివి సింధు సెమీఫైనల్స్ కు చేరుకున్నారు.

**PM-GUJARAT VISIT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు నుంచి మూడు రోజుల పాటు గుజరాత్ లో పర్యటిస్తారు. ఈ పర్యటనలో భాగంగా నరేంద్రమోదీ సోమనాథ్ స్వాభిమాన పర్వ్ కార్యక్రమంలో పాల్గొనడంతో పాటు, రాజ్‌కోట్, అహ్మదాబాద్, గాంధీనగర్ లలో పలు అభివృద్ధి కార్యక్రమాలు , సమీక్షా సమావేశాల్లో పాల్గొంటారు. గిర్ సోమనాథ్ జిల్లాలోని , వెరావల్ లో నాలుగు రోజుల పాటు నిర్వహిస్తున్న సోమనాథ్ స్వాభిమాన పర్వ్ గురువారం ప్రారంభమైంది. 1026 క్రీస్తు శకంలో మహ్మద్ గజిని సోమనాథ్ ఆలయంపై చేసిన దాడి జరిగి వెయ్యేళ్లు పూర్తైన సందర్భాన్ని ఈ

కార్యక్రమం గుర్తు చేస్తుంది. అలాగే 1951లో ఆలయ పునర్నిర్మాణం జరిగి 75 సంవత్సరాలు పూర్తి కానున్న సందర్భం ఈ వేడుకలకు ప్రా ధాన్యత సంతరించుకుం ది. ఈ సాయంత్రం ప్రధానమంత్రి నరేంద్రమోదీ సోమనాథ్ చేరుకుని , సోమనాథ్ ఆలయంలో ఓంకార మంత్ర జపంలో పాల్గొంటారు. అనంతరం ఆలయం వద్ద నిర్వహించే డ్రోన్ షో ను వీక్షిస్తారు.

రేపు జరిగే శౌర్య యాత్రలో నరేంద్రమోదీ పాల్గొంటారు. ఈ యాత్ర సోమనాథ్ ఆలయ రక్షణకు శతాబ్దాలుగా ప్రాణాలు అర్పించిన వీర యోధులను స్మరించేందుకు నిర్వహి స్తారు. సోమనాథ్ స్వాభిమాన పర్వ్ ను పురస్కరించుకుని నిర్వహించే సభలో ప్రధానమంత్రి ప్రసంగిస్తారు. అనంతరం రాజ్‌కోట్ లోని మార్వాడీ విశ్వ విద్యాలయం లో కచ్ , సౌరాష్ట్ర ప్రాంతాల కోసం నిర్వహిస్తున్న వైబ్రెంట్ గుజరాత్ ప్రాంతీయ సదస్సును ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా సదస్సుకు హాజరయ్యే ప్రతినిధులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. వాణిజ్య ప్రదర్శన , ఎగ్జిబిషన్‌ను కూడా ప్రధానమంత్రి ప్రారంభిస్తారు.

సోమవారం రోజు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అహ్మదాబాద్‌లో జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడ్రిచ్ మెర్జ్ తో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. అనంతరం ఇరువురు నేతలు కలిసి సబర్మతి ఆశ్రమాన్ని సందర్శించి, అంతర్జాతీయ గాలిపటాల పండుగలో పాల్గొంటారు.

**NSD**

**FERTILIZERS-IMPORT**

భారత్ ఎరువుల దిగుమతిని గణనీయమైన స్థాయిలో తగ్గించుకుందని కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి త్వ శాఖ తెలి పింది. దేశ అవసరాలలో మొత్తం 73 శాతం ఎరువులను దేశీయంగానే ఉత్పత్తి జరుగు తోందని తెలిపిం ది. 2025 సంవత్సరంలో డిఏపి , నైట్రోజన్, పాస్పరస్, పొటాష్ ఎరువుల 524.62 లక్షల టన్నుల ఉత్పత్తి జరిగిందని తెలిపింది. కాగా 2021 సంవత్సరంలో ఈ ఉత్పత్తి 433.29 లక్షల టన్నులుగా ఉందని పేర్కొంది . ప్రభుత్వం తీసుకున్న సానుకూల చర్యలకు - ఎరువుల తయారీ రంగం ఎకో సిస్టం అభివృద్ధికి ఇది నిదర్శనంగా నిలుస్తుందని మంత్రిత్వ శాఖ తెలియజేసింది.

NSD

## PARL - BUDGET SESSION

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు జనవరి 28వ తేదీ నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు కొనసాగుతాయి. కాగా మొదటి దశ బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 13న ముగుస్తాయని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజుజు సామాజిక మాధ్యమ పోస్ట్ లో పేర్కొన్నారు. రెండవ దశ సమావేశాలు మార్చి 9న తిరిగి ప్రారంభమవుతాయని తెలిపారు. అర్థవంతమైన చర్చలు, పౌర ఆధారిత పరిపాలనకు ఈ సమావేశాలు దోహదపడతాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తికి అనుగుణంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 2026 బడ్జెట్ సెషన్ కోసం పార్లమెంటు ఉభయ సభలను సమావేశపరచడానికి తమ ఆమోదం తెలిపారు.

NSD

## NAVY CHIEF-VESSEL

నావికాదళాధిపతి దినేష్ త్రిపాతి ఐ ఎన్ ఎస్ వి కౌండిన్య నౌక సిబ్బందితో సంభాషించారు . ఈ నౌక ప్రస్తుతం ఓమాన్ కు బయలుదేరి వెళుతుంది. ఈ సందర్భంగా త్రిపాఠి వర్చువల్గా సిబ్బందితో సంభాషిస్తూ ఈ యాత్రలో సిబ్బంది మంచి నైపుణ్యాన్ని ఆశించిన ప్రగతిని సాధించారని చెబుతూ అభినందించారు. గుజరాత్ పోరుబంధర్ నుంచి బయలుదేరిన ఈ నౌక ఇప్పటికే 385 నాటికల్ మైళ్ళ దూరాన్ని ప్రయాణించిందని గుర్తు చేశారు. ఐదవ తరం నౌకైన ఐఎన్ఎస్ V కౌండిన్య ఇది తొలిసారిగా గుజరాత్ నుంచి ఓమన్ కు గత నెల 23వ తేదీన బయలుదేరింది.

NSD

## EXTERNAL AFFAIRS MINISTRY

భారత్, అమెరికా లు లాభదాయకమైన వాణిజ్య ఒప్పందం చేసుకోవడానికి ఆసక్తిని కనబరుస్తున్నాయని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఈ రెండు ఆర్థిక వ్యవస్థల మధ్య ఒప్పందాన్ని త్వరలోనే పూర్తి చేయాలని ఇరు దేశాలు ఆశిస్తున్నాయని తెలిపింది. న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడిన విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి జైస్వాల్ మాట్లాడుతూ ... ఇరు పక్షాలకు ప్రయోజనకరమైన వాణిజ్య ఒప్పందాన్ని చేసుకునేందుకు భారత్ –అమెరికా మధ్య ఇప్పటికే అనేక దశల చర్చలు జరిగాయని జైస్వాల్

తెలుపుతూ...

బైట్ ... జైస్వాల్

NSD

**REV PM - BUS MISHAP**

హిమాచల్ ప్రదేశ్‌లోని, సిర్మౌర్ జిల్లా లో నిన్న జరిగిన బస్సు ప్రమాదంలో 14 మంది మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. సోలన్ నుంచి హరిపూర్ ధార్‌కు వెళ్తున్న ప్రైవేట్ బస్సు లోయలో పడి ఈ ప్రమాదానికి గురైంది. ప్రమాదం జరిగే సమయంలో బస్సులో మొత్తం 66 మంది ప్రయాణికులు ఉన్నారు. కాగా, స్థానికులు, జిల్లా సిబ్బంది సహాయక చర్యలను చేపట్టారు. ఉప ముఖ్యమంత్రి ముఖేష్ అగ్నిహోత్రి ఘటన స్థలాన్ని పరిశీలించారు. గాయపడిన వారికి వివిధ ఆసుపత్రుల్లో చికిత్స అందిస్తున్నారని తెలిపారు. బస్సు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము , ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

ఈ ఘటన అత్యంత హృదయ వి చారకమని, ప్రమాదంలో తమ ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజే శారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని సామాజిక మాధ్యమా క పోస్టులో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ కూడా మృతుల కుటుంబాలకు తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయల చొప్పున , గాయపడిన వారికి 50 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు.

NSD

**MALAYSIA OPEN**

కౌలాలంపూర్ లో జరుగుతున్న మలేషియా ఓపెన్ సూపర్ 1000 బ్యాడ్మింటన్ టోర్నమెంట్ లో పివి సింధు సెమీఫైనల్స్ కు చేరుకున్నారు. నిన్న జరిగిన మ్యాచ్లో తన ప్రత్యర్థి జపాన్ కు చెందిన అకానే యమ గూచి గాయం కారణంగా వైదొలగారు. క్వార్టర్ ఫైనల్స్ లో సింధు తమ

మొదటి గేమ్ లో ప్రత్యర్థి పై 21-11 స్కోరును నమోదు చేశారు . కాగా గాయం కారణంగా ప్రత్యర్థి యమ గూచి ఆట నుంచి వైదొలగ డంతో సింధు సెమీ ఫైనల్ కు చేరుకున్నా రు. సెమీ ఫైనల్స్ లో సింధూ , చైనాకు చెందిన వాంగ్ జీ యి తో తలపడతారు. కాగా , పురుషుల డబుల్స్ విభాగంలో సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి , చిరాగ్ శెట్టిల జోడి సూపర్ 1000 బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నుంచి క్వార్టర్స్ ఫైనల్ లోనే వెనుతిరిగారు. ఇండోనేషియా జంట ఫజర్ ఆల్ఫియాన్, మొహమ్మద్ పిక్రి చేతిలో 10-21, 21-23 స్కోర్ తో ఓడిపోయారు.

**NSD**

**WPL-CRICKET**

ఉమెన్ ప్రీమియర్ లీ క్రికెట్ లో నిన్న నవి ముంబయిలో గత రాత్రి జరిగిన మ్యాచ్లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు , ముంబై ఇండియన్స్ జట్టు పై మూడు వికెట్లతో విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 154 పరుగులు చేసింది. ఇందులో సజీవన్ సజన 45 పరుగులు, నికోలా కారే 41 పరుగులు చేశారు. బెంగళూరు బౌలర్ల లో నడినే డి క్లర్క్ నాలుగు వికెట్లు తీసుకున్నారు. కాగా, ఆ తర్వాత బ్యాటింగ్ ఇక దిగిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు నిర్దేశిత 20 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 157 పరుగులు చేసి విజయం సాధించింది. కాగా, నడినే డీ క్లర్క్ బ్యాటింగ్ లో కూడా 44 బంతుల్లో 63 పరుగులు చేసి కీలక పాత్ర పోషించారు.

**NSD**

**BANGLADESH-NEW BNP CHIEF**

బంగ్లాదేశ్ నేషనల్ పార్టీ బి ఎన్ పి , చైర్ పర్సన్ గా తారిక్ రెహమాన్ నియమించబడ్డారు. మాజీ ప్రధానమంత్రి సుదీర్ఘకాలం పార్టీ చీఫ్ గా పనిచేసిన ఖలీదా జియా మరణంతో చైర్ పర్సన్ పోస్టు ఖాళీ అయింది. నిన్న రాత్రి ఢాకాలో పార్టీ గుల్షన్ కార్యాలయంలో జరిగిన బి ఎన్ పి స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఏకగ్రీవంగా ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. తారిక్ రెహమాన్ 2018 నుంచి బి ఎన్ పి కి తాత్కాలిక చైర్పర్సన్ గా వ్యవహరిస్తున్నారని ఇప్పుడు బి ఎన్ పి పూర్తి బాధ్యతలను ఆయన స్వీకరించారని బి ఎన్ పి సెక్రటరీ జనరల్ మీర్జా ఫక్రుల్ ఇస్లాం విలేకరులకు తెలిపారు.

**NSD**

**SWATI MP-I 10.01.2026**

**PM-GUJARAT VISIT**

Prime Minister Narendra Modi will be on a three-day visit to Gujarat beginning today. During his visit, the Prime Minister will attend several events including the Somnath Swabhiman Parv. Mr Modi will also take part in major development programmes and diplomatic engagements across Rajkot, Ahmedabad and Gandhinagar.

The four-day Somnath Swabhiman Parv, celebrating the enduring spirit of the Somnath Temple, began on Thursday at the coastal town of Veraval in Gir Somnath district. The event marks one thousand years since the first attack on the Somnath Temple in 1026 AD by Mahmud of Ghazni. This year's celebrations also coincide with the upcoming 75th anniversary of the inauguration of the restored temple in 1951.

The Prime Minister will reach Somnath this evening and participate in Omkar Mantra chanting at the Somnath Temple. He will also view drone show at the temple. Tomorrow, the Prime Minister will take part in Shaurya Yatra, a ceremonial procession organised to honour the countless warriors who laid down their lives defending the Somnath Temple over centuries. He will offer prayers at the Somnath Temple and also participate in a public function marking the Somnath Swabhiman Parv.

On commencement of the parv, Prime Minister Modi in a social media post had said that despite repeated assaults in subsequent centuries, the eternal faith of devotees and the civilizational resolve of India ensured that Somnath Temple was rebuilt time and again. He said, the Somnath Swabhiman Parv is also about remembering the countless children of the country, who never compromised with their principles and ethos. The temple stands today as a powerful symbol of resilience, faith and national pride, owing to the collective resolve and efforts to restore it to its ancient glory.

After independence, the effort for restoration of the Temple was undertaken by Sardar Vallabhbhai Patel. One of the most important milestones in this journey of revival was achieved in 1951, when the restored Somnath Temple was formally opened to devotees in the presence of the then President Dr. Rajendra Prasad.

Tomorrow, later in the day, Prime Minister Modi will travel to Rajkot

and formally inaugurate the Vibrant Gujarat Regional Conference for the Kutch and Saurashtra Region at Marwadi University. He will also address the gathering on the occasion. Mr Modi will also inaugurate the trade show and exhibition at the conference.

From Rajkot, the Prime Minister will travel to Ahmedabad where he will inaugurate the remaining stretch of Phase 2 of Ahmedabad metro from Sector 10A to Mahatma Mandir, marking a significant milestone in the city's urban transport infrastructure.

On Monday, the Prime Minister will hold bilateral talks with German Chancellor Friedrich Merz in Ahmedabad. Both leaders will also visit the Sabarmati Ashram and attend the International Kite Festival.

**APARNA DESAI-KHUNT/AHMEDABAD/MAIL/CB/SUPARNA/0444 HRS**

**BAIG: MS NP-I 09.01.2026**

**FERTILIZERS-IMPORT**

India has significantly reduced its dependence on fertilizer imports. The Union Ministry of Chemicals and Fertilizers has informed that nearly 73 percent of the country's total fertilizer requirement was met through domestic production last year. Total domestic production of fertilizers, including urea, DAP, and NPKs, increased to an all-time high of 524.62 lakh tonnes in 2025, compared to 433.29 lakh tonnes in 2021. This growth reflects the robustness of India's fertilizer manufacturing ecosystem and the effectiveness of government interventions. With a strong focus on fertilizer security and the timely availability of nutrients to farmers, the government has prioritised long-term supply agreements for key raw materials and adopted a strategy of strategic diversification to safeguard against global uncertainties and supply disruptions.

**<><>ANAND/RISHU/2220 HRS**

**GAURAV EP-I 09.01.2026**

**PARL - BUDGET SESSION**

The Budget Session of Parliament will commence from 28th of January and will continue till 2nd of April, 2026. In a social media post, Parliamentary Affairs Minister Kiren Rijiju said that the first phase of the

Budget Session will conclude on 13th of February. He said, the Parliament will reassemble for the second phase on 9th of March. Mr Rijiju said that it is a vital step towards meaningful debate and people-centric governance. The Minister informed that on the recommendation of the Central government, President Droupadi Murmu has approved the summoning of both the Houses of Parliament for the Budget Session 2026.

**<><>ANAND/DIPENDRA/2025**

**BAIG:SUSHMA NP-I 09.01.2026**

**NAVY CHIEF-VESSEL**

Navy Chief Admiral Dinesh K. Tripathi has interacted with the crew of the traditionally built stitched ship INSV Kaundinya, which is currently on its maiden overseas voyage to Oman. Interacting virtually today, Admiral Tripathi congratulated the crew on their steady progress and praised the proficiency and resilience displayed during the journey so far. The Navy Chief noted that INSV Kaundinya has successfully covered over 385 nautical miles, from Porbandar in Gujarat. INSV Kaundinya embarked on its maiden overseas voyage from Gujarat to Oman on the 23rd of last month. The vessel is a recreation of a fifth-century ship.

**<><>BAIG/PTI/0219 HRS**

**JAISWAL**

External Affairs Ministry today stressed that India and the US remain interested in a mutually beneficial trade deal between two complementary economies and look forward to concluding it. Briefing reporters in New Delhi, Mr Jaiswal said, the two sides have held multiple rounds of negotiation to arrive at a balanced and mutually beneficial trade agreement.

**[S/B-RANDHIR JAISWAL ON TRADE DEAL WITH US-27 SECS]**

**SWATI::ABHISHEK MP-I 10.01.2026**

**HP-BUS ACCIDENT**

In Himachal Pradesh, 14 people were killed and several others seriously injured after a private bus plunged into a deep gorge near Haripurdhar in Sirmaur district yesterday. The bus, carrying 66 passengers, was travelling from Solan to Haripurdhar when the accident occurred. Local

residents and the district administration launched immediate rescue and relief operations after receiving information about the mishap. Deputy Chief Minister Mukesh Agnihotri, visited the accident site. Later, talking to media, Mr Agnihotri said, the injured are being treated at various hospitals. He added that the administration responded swiftly to the incident and that an inquiry has been ordered to determine the exact cause of the accident.

President Droupadi Murmu, Vice-President C P Radhakrishnan and Prime Minister Narendra Modi have expressed grief at the loss of lives in the bus mishap in Himachal Pradesh.

In a social media post, President Murmu described the incident as extremely heartbreaking. She expressed condolences to the bereaved families who lost their loved ones in the accident and prayed for the speedy recovery of the injured.

Vice-President Radhakrishnan also expressed his heartfelt condolences to the bereaved families.

Prime Minister Modi has announced an ex-gratia of two lakh rupees to the next of kin of each deceased from the Prime Minister's National Relief Fund. The injured will be given 50 thousand rupees.

<><><> **RITESH KAPOOR/SHIMLA/MAIL/0605 HRS**

**GAURAV EP-II 09.01.2026**

**MALAYSIA OPEN**

In Badminton, two-time Olympic medallist P V Sindhu advanced to the semifinals of the Malaysia Open Super 1000 in Kuala Lumpur today after her opponent, Akane Yamaguchi of Japan, retired due to injury. In the quarterfinals, Sindhu took the opening game 21-11 before her three-time world champion opponent, who was wearing a knee brace, decided to pull out of the match. Sindhu will next face China’s Wang Zhi Yi in the semifinals tomorrow. Meanwhile, India’s ace men’s doubles pair of Satwiksairaj Rankireddy and Chirag Shetty bowed out of the Super 1000 badminton tournament in the quarterfinals. The Indian duo lost to the lower-ranked Indonesian pair of Fajar Alfian and Muhammad Fikri 10-21, 21-23.

<><>**RUPESH/PTI/1905 HRS**

**SWATI MP-II 10.01.2026**

**WPL-CRICKET**

In Women's Premier League Cricket, Royal Challengers Bengaluru beat Defending Champions Mumbai Indians by three wickets in Navi Mumbai last night. Put in to bat first, Mumbai Indians posted 154 runs for the loss of six wickets in stipulated 20 overs, with Sajeevan Sajana scoring 45 and Nicola Carey contributing 40 runs. For Bengaluru, Nadine de Klerk picked up an impressive four-wicket haul. In reply, Royal Challengers Bengaluru overhauled the score, posting 157 for the loss of seven wickets in the alloted overs. Nadine de Klerk once again did well, this time with the bat, scoring a match-winning unbeaten 63 off 44 balls. The fourth season of Women's Premier League is being played across two venues - the Dr DY Patil Sports Academy in Navi Mumbai and the BCA Stadium in Vadodara. After the Navi Mumbai leg, the tournament will move to Vadodara, where the remaining 11 matches, including the playoffs, will be held.

<><><>**CB/BAIG/0453 HRS**

**BAIG::SUSHMA NP-II 09.01.2026**

**BANGLADESH-NEW BNP CHIEF**

Bangladesh Nationalist Party (BNP) leader Tarique Rahman has been appointed as the party's chairperson, filling the vacant post following the death of former prime minister and longtime party chief Khaleda Zia.

The decision was taken unanimously at a meeting of the BNP Standing Committee held tonight at the party's Gulshan office in Dhaka, in line with the party constitution. BNP Secretary General Mirza Fakhrul Islam Alamgir confirmed the decision to journalists after the meeting. Mirza informd that Tarique Rahman, who had been serving as the party's acting chairperson since 2018, has now formally assumed the role of BNP chairperson. The Standing Committee meeting was chaired by Tarique Rahman himself and attended by senior party leaders of the party's highest policy making body. Party sources said the emergency meeting also discussed the country's prevailing political situation and outlined the BNP's future course of action.

**<><>Navalsang Parmar/Dhaka/MAIL/2320 HRS**